


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 07-07-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 254 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### 104 కాల్ సెంటర్..

## వన్ స్టాప్ సొల్యూషన్ కావాలి

- జ్వరం లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేసి, వైద్య సేవలందించాలి
- థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: రాష్ట్రంలో ఫీవర్ సర్వే నిరంతరాయంగా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జ్వరం లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేసి, వైద్య సేవలందించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. నోటిఫై చేసిన ఆస్పత్రులను పర్యవేక్షించాలని, ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 104 కాల్ సెంటర్.. వన్ స్టాప్ సొల్యూషన్ కావాలని, థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ పేర్కొన్నారు. వ్యాక్సినేషన్ సెకండ్ డోస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**నకిలీ విత్తనాలను అడ్డుకోవడానికి గట్టి చర్యలు**

జులై 9 నుంచి 23 వరకు రైతు భరోసా చైతన్య యాత్రలు చేపట్టాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఆర్‌బీకేల విధివిధానాలు, సీఎం యాప్ పనితీరు, ఈ-క్రాపింగ్, వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎం జగన్ తెలిపారు. విత్తనాల నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలనలు చేయాలని, నకిలీ విత్తనాలను అడ్డుకోవడానికి గట్టి చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం** : జగనన్న పచ్చతోరణం కార్యక్రమంపై దృష్టి పెట్టాలని, విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా సాగాలని సీఎం జగన్ పేర్కొన్నారు. డిసెంబర్‌కల్లా 4,024 గ్రామాలకు ఫైబర్ కనెక్షన్ అందుతుందని, ఆ సమయానికల్లా ఆయా పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు సిద్ధం కావాలన్నారు. పట్టణాల్లో మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. అర్హులైన వారికి 90 రోజుల్లోగా ఇంటి పట్టాలు ఇవ్వాలని సూచించారు.


**ఈనెల 8న రైతు దినోత్సవం నిర్వహిస్తున్నాం**

ఆర్‌వోఎఫ్‌ఆర్ కింద పంపిణీ చేసిన భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, హార్టికల్చర్, సెరికల్చర్‌లు ఆయా భూముల్లో సాగయ్యేలా చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న రైతు దినోత్సవం నిర్వహిస్తున్నామని, 22న వైఎస్ఆర్ కాపునేస్తం, 29న జగనన్న విద్యాదీవెన అమలు చేస్తామని సీఎం జగన్ తెలిపారు.

### మిజోరం గవర్నర్‌గా

## కంభంపాటి హరిబాబు

**8 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం**



హరియాణా - బండారు దత్తాత్రేయ



మిజోరం - కంభంపాటి హరిబాబు

న్యూఢిల్లీ: కేంద్రం 8 మంది కొత్త గవర్నర్ పేర్లను ప్రకటించింది. మిజోరాం గవర్నర్‌గా విశాఖపట్నం మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు నియమితులయ్యారు. హిమాచల్ నుంచి హర్యానాకు దత్తాత్రేయ బదిలీ అయ్యారు. కర్ణాటక గవర్నర్‌గా థావర్‌చంద్ గెహ్లోట్(ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్నారు), గోవా గవర్నర్‌గా శ్రీధరన్ పిళ్లై (మిజోరాం ప్రస్తుత గవర్నర్), హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్రన్ విశ్వనాథ్‌ను కేంద్రం ప్రకటించింది. మధ్యప్రదేశ్ గవర్నర్‌గా మంగూబాయి చగన్‌భాయ్ పటేల్, త్రిపుర గవర్నర్‌గా సత్యదేవ్



త్రిపుర గవర్నర్‌గా సత్యదేవ్ నారాయణ్ ఆర్య



కర్ణాటక గవర్నర్‌గా థావర్‌చంద్ గెహ్లోట్

## అనకాపల్లి వద్ద కూలిన వంతెన

### ఇద్దరు దుర్మరణం



అనకాపల్లి : అనకాపల్లి లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అనకాపల్లి నుంచి వైజాగ్ వెళ్లే రోడ్డు లో శివారు డైట్ జంక్షన్ వద్ద మంగళవారం బ్రిడ్జి కూలిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ, కార్లపై వంతెన పడడంతో కొందరు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

వార్త దావానలంలా వ్యాపించడంతో ఘటన ను చూసేందుకు జనం తండోపతండాలుగా చేరారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపడుతున్నారు. అనకాపల్లి నుంచి అటు సబ్బవరం ఇటు విశాఖ వెళ్లే జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జంక్షన్ లో పై వంతెన నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవలే పది రోజుల కిందటే వేసిన పై స్తంభాలు మంగళవారం కుప్ప కూలిపోయాయి. లారీ పై పడటంతో నుజ్జునుజ్జయింది. రెండు కార్లపై పడడంతో కారులో ఉన్న వారి ప్రాణాలు పోయాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి కావడంతో ప్రమాదం జరగగా సంఘటనా స్థలం అంతా రద్దీగా మారింది. కట్టడంలో నాణ్యత లోపమా, సాంకేతిక లోపంతో కూలిపోయిందో అనేది అధికారులు ఇంకా తేల్చాల్సి ఉంది.

సంఘటన ఏదైనా మరోసారి ప్రజల మెదడులో ఆలోచన మొదలైంది. ఇంకా కడుతున్న దశలోనే బ్రిడ్జి కూలిపోవడం ఏమిటనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.- పాలకుల లోపమా, అధికారుల లోపమా, కాంట్రాక్టర్ల లోపమా. కమీషన్ల కక్కుర్తే కారణమా. ఏమనుకోవాలి.

ఎవరిని అనాలి. ఏదైతేనేం వంతెన కూలి పోయింది. అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ సంఘటనకు సంబంధించి ఎవరు పై ఎలాంటి చర్యలు ఉన్నా ఏమి లాభం. జరిగింది జరిగిపోయిందనే భావన వ్యక్తమవుతోంది.

## జులై 9 నుంచి రైతు చైతన్య యాత్రలు

- వ్యవసాయ రంగం 62 శాతం మందికి జీవనోపాధి కల్పిస్తోంది

ఉపాధి హామీ పనుల్లో దేశంలో ప్రథమ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ లకు అభినందనలు

ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి






వార్త 2లో...

### కంభంపాటికి పవన్ అభినందనలు



అమరావతి: మిజోరం గవర్నర్‌గా నియమితులైన ఏపీ భాజపా సీనియర్ నేత కంభంపాటి హరిబాబును జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభినందించారు. ఆంధ్రా

తరువాయి 2లో..

## ఏపీలో జాతీయ విద్యావిధానం

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

అనంతపురం: ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ విధానం అమలుతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతపురం ఓటీఆర్ఐ ప్రాంగణంలో రూ.22 కోట్లతో నిర్మిస్తున్న ఫార్మసీ కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. విద్యాశాఖలో రెండు వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్ విద్యాబోధనకు రెండు వర్సిటీలను ఎంపిక చేశామన్నారు.

విద్యాదీవెన పథకంలో భాగంగా రాష్ట్రంలో 35 లక్షల మంది విద్యార్థులు ల్యాప్‌టాప్‌లు కావాలని ఐచ్ఛికంగా

తరువాయి 2లో..

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి



అమరావతి: తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పూలవాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కైలే అనిల్ కుమార్, మల్లాది

తరువాయి 2లో..




## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి వేడుకలు



ములగాడ: విశాఖపట్నం పశ్చిమ నియోజక వర్గం పారిశ్రామిక ప్రాంతంలో "భారతీయ జనసంఘ్ పార్టీ" వ్యవస్థాపకులు స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి వేడుకలు జీవీఎంసీ 60వ వార్డ్ బీజేపీ అధ్యక్షు డు మన్మథరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ని పురస్కరించు కుని గుల్లలపాలెం ఉడా కోలనిలో ఇండోర్ స్టేడియం దగ్గర మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎన్.గజపతిరావు విశాఖపట్నం అర్బన్ "బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి కె. వసుంధర , విశాఖపట్నం అర్బన్ జిల్లా బిజెపి యువమోర్చా కార్యవర్గ సభ్యుడు పి.అభిరామ్ ఆత్మీయ అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్.గజపతిరావు మాట్లాడుతూ, మన దేశ సమగ్రత, సమైక్యత కోసం అవిరాళంగా కృషిచేసిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన "భారతీయ జనసంఘ్ పార్టీ(దీపం గుర్తు)" ఇప్పుడు మనం నాటిన మొక్కలాంటిది. అది మహావృక్షంగా ఎదిగి "భారతీయ జనతా పార్టీ" గా ఆవిర్భవించి కమలం గుర్తుతో జన హృదయాలను దోచుకుని భారతదేశంలో పలు రాష్ట్రాలలో, కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఘనత నాటి తరం నాయులైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీనదయల్ ఉపాధ్యాయ వంటి పెద్దల కృషి పట్టుదల అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## ప్రతీ దుకాణం ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండాలి

*- జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు*




విశాఖపట్నం : ప్రతీ దుకాణం ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండేలా చూడాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు శానిటరీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎనిమిదవ జోన్ 90వ వార్డులోని బుచ్చిరాజు పాలెం, సుసర్ల కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ దుకాణాల ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండాలని, లేని యెడల వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, నిషేదిత ప్లాస్టిక్ అమ్మ కుండా చూడాలని ఆదేశించారు. ప్రతీ ఇంటినుండి చెత్త సేకరణను పరిశీలించి, పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలిచ్చారు. తడి-పొడి మరియు ప్రమాధకరమైన చెత్తనూ వేరు వేరుగా తీసుకోవాలని, రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్ర పరిచి, చెత్తను డంపింగు యార్డుకు తరలించాలని, పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని హెచ్చరించారు. దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని, వీదులలో ఫాగింగు చేయాలని తెమీ పాస్ ద్రావం నిల్వ ఉన్న నీటి కుండీలలో కలపాలని, పరిసరాలను పొడిగా ఉండేలా చూడాలని, డస్ట్ బిన్లు, లిట్టర్ బిన్లను శుభ్రపరచాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రధర్, శానిటరీ సూపర్వైజర్ అప్పారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొనారు.

## 22 వ వార్డు లో జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు




మద్దిలపాలెం : జీవీఎంసీ జోన్ 3 కమిషనర్ శివ ప్రసాద్ 22 వ వార్డు లో ప్రజా ఆరోగ్య మారియు పారిశుద్ధ్య పనులు, తడి చెత్త పొడి చెత్త సేకరణ తీరు పై మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టీని ని పరిశీలించారు. అనంతరం తడి చెత్త పొడి చెత్త సేకరణ జరుగుతున్న తీరుపై సమీక్షించారు.

కాలువలు గడ్డల లో పూడికతీత జరుగుతున్న పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ సమక్షంలో జరిగిన సమీక్షలో జోన్ 3 శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్ , వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ బంగారు రాజు, సచివాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పంపిణీ



గాజువాక: నేటి విద్యార్థులు పౌష్టికాహారం లోపంతో బాధపడకూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారని 79వ వార్డ్ వైసిపి ఇంచార్జి అప్పికోండ మహా లక్ష్మి నాయుడు తెలిపారు. మంగళవారం 79 వ వార్డులో జగనన్న గోరుముద్ద పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 79వ వార్డ్ వైసిపి ఇంచార్జి అప్పికోండ మహా లక్ష్మి నాయుడు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థులకు చాలా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, అమ్మ ఒడి ఇలా చాలా పథకాలు అందులో ఒక పథకం జగనన్న గోరుముద్ద అని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఒక రోజులో ఉండే మెనూ ఇలా వారానికి రోజు ఒక మెనూ స్టూడెంట్స్ కి పెట్టడం చాలా హర్షించదగ్గ విషయం అని అన్నారు. పేద స్టూడెంట్స్ కి ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని ప్రతి ఒక్క స్టూడెంట్ కి కూడా ఆరు కేజీలు కందిపప్పు ప్రభుత్వం తరపు నుంచి అందజేశారని అప్పికోండ మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రౌతు నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, స్టూడెంట్స్, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డమ్మీలుగా డీఎంహెచ్ఓలు

*- జీఓ 64ను ముఖ్యమంత్రి రద్దు చెయ్యాలి!!*

*- లోక్ సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి*




విజయనగరం : రాష్ట్రంలో ని వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ప్రతిజిల్లా లో ఉండే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల (డీఎంహేచ్ఓ)ను డమ్మీలుగా చేసి వారి అధికారాలను,వారి పరిపాలన వ్యవస్థని జిల్లాలో ని జేసి లకు ధారాదత్తం చెయ్యడానికి ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 64 ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే రద్దు చేయాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైద్యుల హక్కులు ను నిర్వీర్యం చెయ్యడమే కాకుండా అన్నిరకాల బాధ్యతలను ఐఏఎస్ లకు అప్పగించడం వైద్య వృత్తిని, వైద్యులను రాష్ట్ర ప్రభుత్వం అవమానించడమేనని ఐఏఎస్ చదివినంత మాత్రాన వైద్య వృత్తిలో ని కీలక సమస్యలు వారికి ఏమి అవగాహన ఉంటుందని ప్రభుత్వం ని ప్రశ్నించారు, వైద్య విద్య,వైద్య ఆరోగ్య కుటుంభం సంక్షేమ శాఖ, జిల్లా రాష్ట్ర అధికారుల అధికారాలను పూర్తి విఘాతం కలిగేలా ప్రభుత్వం వ్యవహరించవద్దని,పీసీ అండ్ పిఎన్డీటీ యాక్ట్,క్లినికల్ ఎస్టాబ్లిస్మెంట్ యాక్ట్, ఫుడ్ సేఫ్టీ యాక్ట్,కింద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఎన్నో అధికారాలు సంక్రమించాయని ఇది మరచిపోయిన ప్రభుత్వం వైద్యుల ఏసీఆర్ లపై ఐఏఎస్ లకు అధికారాలు ఇస్తూ డీసీహెచ్ ఎస్,బోధనాస్పత్రుల సుపరెండెంట్లు,మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు,ఎన్ హెచ్ ఎమ్, ఆయుష్ శాఖలకు చెందిన అధికారాలు కూడా జేసీ లకు ధారాదత్తం చెయ్యడం మంచిదికాదని భీశెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కోరారు,కనీసం 30 ఏళ్ల అనుభవం ఉంటేనే గాని వైద్య శాఖలో జిల్లా అధికారుల స్థాయి కి డాక్టర్లు వస్తారని,వైద్య,శస్త్ర చికిత్సలు పట్ల వారికుండే అనుభవం ఐఏఎస్ జేసి లకు ఎలావుంటుందని, జిల్లా అధికారులు పని మానేసి ప్రతి చిన్న పనికి, అనుమతుల కోసం జేసి ల చుట్టూ గంటలకొద్దీ పడిగాపులు పడటం మంచి పద్ధతి కాదని దీనివలన పరిపాలన కుంటుపడుతుందని ప్రభుత్వం వెంటనే 64 జీఓ ని రద్దు చేయాలని ప్రభుత్వ డాక్టర్ల గౌరవం పెరిగేలా చూడాలని భీశెట్టి ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.

## జంతువుల ద్వారా వ్యాధులను నివారించవచ్చు

*- పశు సంవర్ధక శాఖ జె.డి డా.యం.కిశోర్ -*



శ్రీకాకుళం : జంతువులను శాస్త్రీయ పద్ధతులలో పెంచుకోవడం వలన వాటినుండి సంక్రమించే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. యం.కిశోర్ పేర్కొన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయ ప్రాంగణంలో రేబిస్ వ్యాధి నిరోధక టీకాల శిబిరం మరియు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జె.డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రతీ ఇంట్లో జంతువులను పెంచుకోవడం అలవాటుగా మారిందని అన్నారు. జంతువులతో మానవుని సహచర్యం ఎంతో ప్రాచీనమైందని, ప్రతి మనిషి పశు పక్ష్యాదుల నుండి ఉత్తత్తి అయ్యే పాలు, గ్రుడ్లు, మాంసంపై ఆధారపడియున్నారని తెలిపారు. జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులను జూనోటిక్ వ్యాధులని పిలుస్తారని చెప్పారు. జంతువుల సహచర్యం వలన సుమారు 280 వ్యాధుల వరకు సంక్రమించే అవకాశమున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. జూనోటిక్ వ్యాధులు చాలారకాలు ఉన్నప్పటికీ వాటి గురించి భయపడవలసిన అవసరం లేదని తెలిపారు. ఆరోగ్య విజ్ఞానంపై అవగాహన కల్పించడం వ్యక్తిగత పరిశుభ్రత, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మానుకోవడం వలన కొంతమేర నివారించుకోవచ్చని చెప్పారు. అలాగే జంతువులకు సరైన సమయంలో టీకాలను వేయిస్తూ, శాస్త్రీయ పద్ధతులలో పెంచుకోవడం వలన జూనోటిక్ వ్యాధుల నుండి పూర్తి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం రోజున ప్రతీ ఏటా శిబిరాలను నిర్వహించడం మరియు జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. కోవిడ్ నేపధ్యంలో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ, కోవిడ్ నిబంధనల మేరకు జంతువులకు టీకాలను వేయించి రేబిస్ వంటి వ్యాధుల నుండి రక్షణ పొందాలని ఆయన ఆశించారు. జూనోటిక్ వ్యాధులపై అవగాహన పెంపొందించే కరపత్రాలను ఇతర అధికారులతో కలిసి విడుదల చేసారు. అలాగే జూనోటిక్ వ్యాధులు సోకకుండా ఉండేందుకు రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డివిజన్ డెప్యూటీ డైరక్టర్ డా. యం.జగన్నాథం, యస్.ఎల్.బి.పి డెప్యూటీ డైరక్టర్ డా. ఎ.ఈశ్వరరావు, వి.పి.సి డెప్యూటీ డైరక్టర్ డా. మనోజ్ కుమార్, ఇ.ఓ., డి.ఎల్.డి.ఏ డెప్యూటీ డైరక్టర్ డా. చంద్రశేఖర్, వి.పి.సి సహాయ సంచాలకులు డా. మాదిన ప్రసాదరావు, పశు సంవర్ధక శాఖ పశు వ్యాధుల వైద్యులు మరియు సహాయ సంచాలకులు డా. మోహిని కుమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మిజోరం గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

నారాయణ్ ఆర్య, జార?ండ్ గవర్నర్‌గా రమేష్ బయాస్ నియమితులయ్యారు.

కేంద్ర మంత్రివర్గ పునర్వ్యస్థీకరణకు ముందే కేంద్రం.. గవర్నర్ల నియామకాలను జరిపింది. రేపు కేంద్ర మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ జరిగే అవకాశం ఉంది.

**గవర్నర్ల వివరాలు ఇలా..**

- మిజోరం - కంభంపాటి హరిబాబు
- హరియాణా - బండారు దత్తాత్రేయ
- కర్ణాటక - థావర్‌చంద్ గెహ్లాత్
- మధ్యప్రదేశ్ - మంగూభాయ్ పటేల్
- గోవా - పీఎస్ శ్రీధరన్ పిళ్లై
- త్రిపుర - సత్యదేవ్ నారాయణ్
- ఝార్ఖండ్ - రమేశ్ బైస్
- హిమాచల్ ప్రదేశ్ - రాజేంద్ర విశ్వనాథ్

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి

విష్ణు, సుధాకర్‌బాబు, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

**మహనీయుల స్ఫూర్తితో..**

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో.. సమ సమాజం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. మహనీయుల స్ఫూర్తితో ఎప్పటికప్పుడు ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కుబడి మాటలు కాకుండా ఆచరణాత్మకంగా సీఎం చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికీ మేలు జరిగేలా సీఎం అడుగులు వేస్తున్నారన్నారు. అన్ని వర్గాలకూ పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని సజ్జల అన్నారు.

## ఏపీలో జాతీయ విద్యావిధానం

కోరినట్లు మంత్రి తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులకు భారం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో టంగుటూరి ప్రకాశంపంతులు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి వీసీని నియమించలేదన్నారు. కేబినెట్ ఆమోదంతో ఆంధ్రకేసరి యూనివర్సిటీగా పేరు మార్చి రూ.300 కోట్లు బడ్జెట్ కూడా కేటాయించినట్లు మంత్రి వివరించారు.

## కంభంపాటికి పవన్ అభినందనలు

యూనివర్సిటీ ఆచార్యుడిగా, ప్రజాప్రతినిధిగా విశాఖకు ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే, ఎంపీగా.. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించారని వెల్లడించారు. హరిబాబు అనుభవం మిజోరం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే హరియాణా గవర్నర్‌గా బాధ్యతలు తీసుకోనున్న బండారు దత్తాత్రేయకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో విశేష అనుభవం ఉన్న దత్తాత్రేయ... ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్‌కి విలువైన సేవలు అందించారని కొనియాడారు. భవిష్యత్తులో హరియాణా రాష్ట్ర ప్రగతిలో తన వంతు పాత్రను పోషిస్తారని జనసేనాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జులై 9 నుంచి రైతు చైతన్య యాత్రలు



విశాఖపట్నం : రాష్ట్రం లో ఉపాధి హామీ పనుల్లో 17కోట్ల 18లక్షల పని దినాలు కల్పించి జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపినందుకు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. మంగళవారం ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి స్పందనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కోవిడ్-19, ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు, డాక్టర్ వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ (రూరల్), ఏఎంసియుఎస్ బిఎంసియుఎస్, వై.ఎస్.ఆర్. అర్బన్ క్లినిక్ లు, పేదలకు 90 రోజుల్లో ఇళ్ల పట్టాల పంపిణీ, ఆర్ఓఎఫ్ఆర్, జూలై లో నిర్వహించనున్న వైఎస్ఆర్ రైతు భరోసా,కాపు నేస్తం, జగనన్న విద్యా దీవెన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి (వైద్య ఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్, డీజీపీ గౌతం సవాంగ్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి. ఉషారాణి, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, ఇతర ఉన్నతాధికారులు హాజరు కాగా విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, జీవీఎంసీ కమిషనర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్లు ఎమ్. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, కల్పనా కుమారి పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి



భీమునిపట్నం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా దేశ ఉపప్రధానిగా కూడా వ్యవహరించిన వెనుకబడిన వర్గాల ఆశాదీపం బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి ఎంతో సేవ చేశారని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జగ్జీవన్ రామ్ 113వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలు, దళితులకే కాకుండా దేశ సౌభాగ్యాన్ని కాంక్షించిన మహోన్నత వ్యక్తిగా జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. తొలి దళిత ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారని కొనియాడారు. అంటరానితనం రూపుమాపేందుకు ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. నేడు దళితులే కాకుండా ప్రజలు అనుభవిస్తున్న ఫలాలను అందించినవారిలో బాబూ జగ్జీవన్ రామ్ కూడా ఒకరని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

# ఇసుక తరలించడానికి అనుమతి ఇవ్వాలి



అరకులోయ : అరకు నియోజకవర్గ పరిధిలో అరకు వ్యాలీ. డుంబ్రిగూడ. మండలాల నిరుద్యోగ యువకులు వాహన మిత్ర పధకం ద్వారా వాహనాలను తిప్పుకోవడానికి గిరిజన ప్రాంతంలో జరుగుతున్న కాంట్రాక్ట్ ప్రభుత్వ కార్యకలాపాల్లో గిరిజనులు నిర్మించుకున్న టువంటి గృహములో ఇసుక అందుబాటులో లేనందున పలు సమస్యలను ఎదుర్కొంటు న్నామని అరుకు వర్గ ఎమ్మెల్యే పాల్గొన్నాను వినతి పత్రం అందించారు బుధవారం జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన కు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో సురేంద్ర వాహన మిత్ర సంఘ ప్రతినిధులు కొండలరావు గణేష్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో 40 మంది వాహనదారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడిరైతులకు డెయిరీ అండగా ఉంటుందని మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. మునగపాక మండలంలో గొల్లలపాలెం గ్రామ పాడిరైతు ఎస్ అప్పారావు ఆవు మృతి చెందడంతో మంగళవారం ఆయనకు మేనేజర్ శేషు చేతులు మీదుగా రూ. 50 వేలు చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ పాలకు అధిక ధర చెల్లిస్తూ, రైతుల ఆర్థికాభివృద్ధికి డెయిరీ కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో....

పాల సంఘం అధ్యక్షుడు ఎమ్ అంజలి, ఎమ్ అప్పలరాజు, అప్పారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న

## కటుమూరి సతీష్



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు అంబెడ్కర్ కోలనిలో మంగళ వారం జరిగిన శ్రీశ్రీశ్రీ పైడి మాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో డిప్యుటీ మేయర్ పాల్గొ న్నారు. ఈ మేరకు అమ్మ వారిని దర్శించు కున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మహో త్సవంలో స్థానిక 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ తో పాటుగా గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గొలుగొండలో శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

గొలుగొండ : డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాష్ట్ర మహాసంపర్క్ అభియాన్ ప్రాముఖ్ గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్య క్రమంలో గొలుగొండ బిజెపి మండల అధ్య క్షులు గుమ్ముడు గమేష్, ప్రధాన కార్యదర్శి పైల సత్యరామ్‌ప్రసాద్, యువ మోర్చ అధ్యక్షులు నరేష్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల పరిశీలన

## - వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ సెమిష్టర్ పరీక్ష కేంద్రాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మంగళవారం ఉదయం సందర్శించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత

### చెట్టుకి ఉరిపోసుకొని

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



గాజువాక : స్టీల్ ప్లాంట్ పోలీస్టేషన్ పరిధి వడ్లపూడి రైల్వే కాలనీలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానిక సచివాలయ విఆర్వో సమాచారం మేరకు స్టీల్ ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే జరిగిన సంఘటన తీరు చూస్తుంటే ఎవరో హత్యకు పాల్పడి ఇలా చెట్టుకు వెలదీదీసారేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ తామని స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలియజేశారు.

# మిజోరం గవర్నర్ గా డా.కంభంపాటి హరిబాబు

## - హర్షం వ్యక్తం చేసిన బీజేపి నేత కేఎన్ఆర్



గాజువాక: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు మిజోరం గవర్నరుగా కేంద్రం నియ మించిన సందర్భముగా బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డా.కరణంరెడ్డి నరసింగరావు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత మైన వ్యక్తిత్వం, నిగర్వి, నిస్వార్ధ పరుడు బీజేపీ బలోపేతానికి కృషి చేసిన మహానేత కంభంపాటి హరిబాబు అని ఆయన మరిన్నీ ఉన్నత పద వులు అధిరోహించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# పెంపుడుకుక్కల కు ఉచితముగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు



భీమునిపట్నం : మెట్రో వాయిస్ ప్రతినిధి ప్రపంచ జూనోసిస్ డే ను పురస్కరిం కొని మంగళవారం ఇళ్ళ లో ఉన్న సుమారు 500 పెంపుడు కుక్కల కు ఉచితముగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశామనిపశువర్ధనశాఖ భీమిలి డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ బి.వెంకట రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మరియు విశాఖపట్నం జిల్లా ఇంచార్జి కోడూరి లక్ష్మీనారాయణ మిజోరాం రాష్ట్ర నూతన గవర్నర్ గా నియమితులైన డా.కంభంపాటి హరిబాబుని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ హరిబాబు ఎమ్మెల్యే, ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఎనలేని సేవలందించారని, ఇక ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

### రావాడ స్కూల్ లో

# కందిపప్పు పంపిణీ చేసిన సర్పంచ్ మోటూరు



పరవాడ : కోవిడ్ కారణముగా స్కూల్ తెరవని పక్షములోగ్రామము లో గల స్కూల్ కమిటీ వారు ,సంసిద్ధత అవగాహన కార్యక్రమమును మంగళవారము ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక రావాడ సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు హజరైన్నారు. అనంతరము అయన మాట్లడుతూ స్కూల్ హెడ్ మాస్టర్లు ఇచ్చే పత్రాలు గ్రామాల్లో విద్యార్థులకు అందజేయాలని తెలియజేసారు.సప్తగిరి దూర దర్శన్ ద్వారా పాఠాలు వినాలని తెలిపారు. అనం తరము గతంలో ఇవ్వవలసిన కంది పప్పును సర్పంచ్ మోటూరుసన్యాశినాయుడు చేతులు మీదుగా విద్యార్దులు తల్లిదండ్రులుకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శి లక్ష్మణ్ రావు మరియు విద్యర్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

### మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

# మొకర నారాయణరావు 9వ వర్ధంతి



భీమునిపట్నం : టీడీపీ సీనియర్ నాయకులు, భీమిలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మొకర నారాయణరావు 9వ వర్ధంతిని పురస్కరించుకుని భీమిలి జోన్ 3వ వార్డులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో మొకర నారాయణ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. టి డి పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భవించి భీమిలి నుండి పార్టీలో మొట్టమొదటి సారిగా సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మొకర నారాయణరావు అని గుర్తు చేశారు. పార్టీలో కీలకమైన పాత్ర పోషిస్తూ ఎన్నో పదవులను పొందారని అన్నారు. భీమిలి టీడీపీ కంచుకోట అనడానికి మొకర నారాయణరావు కృషి చాలా ఉందని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా, వైస్ చైర్మన్ గా, వుడా డైరెక్టర్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా మరియు రాష్ట్ర నాగవంశం సంఘం అధ్య క్షులుగా ఎన్నో పదవులను పొంది విశిష్టమైన సేవలందించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో....

టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, భీమిలి డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, 3వ వార్డు అధికార ప్రతినిధి కాసరపు ఎల్లాజీ, కార్యదర్శిలు అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని సేవలు అందించారు

## - నాయకత్వాన్ని ఆయన నుంచి నేర్చుకోవాలి



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజకీయ నాయకునిగా బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి ఎనలేని సేవలు చేసారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ పరిపాలనా భవనంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి వీసీ పూలమాల వేసి నివాళి అర్పించారు. భావితరాలపై ఆయన చెరగని ముద్ర వేసారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏయూలో జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం నెలకొల్పేదిశగా ప్రభుత్వానికి ప్రతిపాదన పంపనున్నామని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, దేశం గర్వించే మేధావిగా బాబు జగ్జీవన్‌రామ్ నిలుస్తారని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూలోని ఆయన విగ్రహానికి మంగళవారం ఉదయం పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధికారతకు, ప్రగతికి ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోని అనేక అత్యున్నత పదవులను, సుదీర్ఘ కాలం విభిన్న కేంద్ర మంత్రి పదవులను పొందిన ఘనత ఆయన సొంతమన్నారు. తాను చేపట్టిన ప్రతీ పదవికీ ఆయన వన్నెతెచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్,పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, వై.రాజేంద్ర ప్రసాద్, కె.శ్రీనివాస రావు, ఎస్.సుమిత్ర, ఎస్.కె భట్టి, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, డీన్‌లు ఆచార్య టి.వెంటక క్రిష్ణ, ఎన్.ఏ.డి పాల్, టి.షారోన్ రాజు, ఎస్సీ,ఎస్టీ, బిసి సి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆచార్య పి.అర్జున్ ఆచార్యులు, పరిశోధకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీ

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే స్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొందరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

## పలువురు పరిశోధకులకు గీతం పిహెచ్‌డి అవార్డు

### - శాస్త్ర, సాంకేతిక అంశాలపై వినూత్న శోధనలు

సాగర్‌నగర్: సాంకేతిక, జీవ, రసాయన, ఔషధ శాస్త్రలలో సమాజహితమైన అంశాలపై పరిశోధనలు జరిపిన పలువురు పరిశోధకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డులను మంగళవారం ప్రకటించింది. అధిక పట్టు ఉత్పత్తికి గాను పట్టు పురుగులకు అందించే ఆహారం ఏవిధంగా ఉండాలి అనే అంశంపై బయోటెక్నాలజీ పరిశోధకురాలు రేష్మ రాజన్ అధ్యయనం జరిపారు. పట్టు ఉత్పత్తిలో చైనా తరువాతి స్థానం భారత్ దేనని ఆర్థికంగా రైతులకు ప్రయోజనం కలిగించే పట్టు ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలవాలంటే ఏ విధమైన చర్యలు చేపట్టాలి అనే విధంగా తన పరిశోధన జరిపానని అమె పేర్కొన్నారు. బాంబిక్స్ మోరి పట్టు పురుగులు లార్వాలో నాణ్యత, అధిక ఉత్పత్తి సాధించడానికి అవసరమైన పోషకాహారాన్ని రైతులు ఎలా అందించాలో తన సిద్ధాంత వ్యాసంలో సూచించినట్లు డాక్టర్ రేష్మారాజన్ తెలిపారు. అమె పరిశోధనకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది.

జాతీయ రహదారులపై వాహనాలు ఒక దానిని ఒకటి ఢీకొని ప్రమాదాలు సంభమించకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించినందుకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకుడు డాక్టర్ పి.పార్ధసారధికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. మ్యాట్ ల్యాబ్ ఆధారంగా తాను పరిశోధించిన నమూనా విధానం వల్ల వాహన చోదకుల ఆరోగ్య పరిస్థితిని వాహనం నడిపే సమయంలో సునిశితంగా గమనిస్తూ నిద్రలోకి జారుకున్నా, హఠాత్తుగా అనారోగ్య పరిస్థితి ఎదురైనా ప్రమాదాన్ని ముందుగానే పసిగట్ట వచ్చునని ఆయన తెలిపారు.

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో బ్లాక్‌చైయిన్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విలువైన డిజటల్ రికార్డులను హ్యాకింగ్ గురికాకుండా ఎలా భద్రపరచవచ్చో పరిశోధన ద్వారా గుర్తించినందుకు కంప్యూటర్ సైన్స్ పరిశోధకురాలు జి.నవ్యకు గీతం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. వికేంద్రీకృతంగా వివిధ ప్రాంతాలలో ఉండే విలువైన డిజిటల్ రికార్డులను ఉపయోగించుకోవడంలో బ్లాక్‌చైయిన్ ఆధారంగా అనుమతులు మంజూరు చేయడం హ్యాకింగ్‌ను నివారిస్తుందిన డాక్టర్ నవ్య తన పరిశోధన ద్వారా వెల్లడించారు.

విజ్ఞాన శాస్త్ర రంగంలో అంతరిక్ష ఛాయ చిత్రాల నుంచి వైద్యరంగంలో ఇతరత్రా ఉపయోగించే డిజటల్ చిత్రాలను తక్కువ విద్యుత్తు వ్యయంతో స్పష్టంగా కనిపించడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసినందుకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకురాలు వి.రమాదేవికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. వేదిక్ గణిత శాస్త్ర సూత్రాల ఆధారంగా వి.ఎల్.ఎస్.ఐ. పరిజ్ఞానాన్ని తన పరిశోధనల ద్వారా గుర్తించినట్లు డాక్టర్ రమాదేవి తెలిపారు. ఛాయా చిత్రాలను వివిధ పరిమాణాలలో కుదించినా చిత్రాలలో స్పష్టత దెబ్బతినకుండా చూడటంలో తాను అభివృద్ధి చేసిన పరిజ్ఞానం ఉపయోగపడుగలదన్నారు. రక్షణ అవసరాలకు ఈ పరిజ్ఞానం కీలకమన్నారు.

## పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: జోన్ 6 జీవీఎంసీ 69వ వార్డ్ షీలానగర్ కాలనీ లో పార్క్ అభివృద్ధి పనులకు జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ మేయర్ గొల గాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని స్థానికుల అభిప్రాయం మేరకు వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ 19.95 లక్షల అంచనా వ్యయం తో ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీ కారం చుట్టినట్లు తెలిపారు.

త్వరితగతిన అభివృద్ధి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, జోన్ 6 జెడ్ సి శ్రీధర్, సీపీఎం నాయకులు సుబ్బారావు, జీవీఎంసీ అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## రాచపోలమాంబ అమ్మవారి మహోత్సవాలు ప్రారంభం



అల్లిపురం: గ్రామదేవత శ్రీరాచపోలమాంబ అమ్మవారి మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

సదనం పట్టు ఆలయంలో జరిగే ఈ మహోత్సవాలు నెలరోజుల పాటు నిర్వహిస్తారు.ఇందులో భాగంగా మంగళవారం భూలోకమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వేకువజామున నుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్ధ ప్రసాదలను అందజేశారు.ముందుగా సదనంపట్టు దగ్గర ఉన్న అమ్మవారిని దర్శించుకుని తరువాత అల్లిపురం గోకుల్ థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ రాచపోలమాంబ ప్రధాన ఆలయంలో ఉన్న భూలోకమ్మ ను దర్శించుకున్నారు.నెలరోజుల పాటు అమ్మవారి ప్రత్యేక పూజలు,కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ఈనెల 26న తోలేళ్ళు ఉత్సవం,మరుసటి రోజు మంగళవారం అమ్మవారి ప్రధాన పండుగ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.పై కార్యక్రమాలన్నీ కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడమే కాకుండా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు మాస్క్,భౌతిక దూరం పాటించాలని వారు సూచించారు.మంగళవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు మజ్జి విజయ్ కుమార్ రెడ్డి,బొట్టరమేష్ రెడ్డి,పండా రవి,పాలశంకర్ రెడ్డి,లాబి విజయ్ కుమార్,సత్యరావు పండా కేశవ,బొర తిరుమల్ రెడ్డి తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కులమతాలకు అతీతంగా ప్రతి పేదవాడికి పక్క ఇల్లు

### మెగా హౌసింగ్ గ్రౌండ్ మేళాలో పాల్గొన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి : ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి మండలం పశు వైద్యశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని శునకాలకు టీకాను ప్రారంభించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. అనంతరం వైయస్సార్ జగనన్న కాలనీ లో జరిగిన మెగా హౌసింగ్ గ్రౌండ్ మేళా కార్యక్రమలలో దువ్వాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు. "మెగా హౌసింగ్ గ్రౌండ్ మేళా" కార్యక్రమంలో భాగంగా దువ్వాడ శ్రీనివాస్ టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం లఖిదాసుపురం, నర్శిపురం లేఅవుట్ లలో "వైస్సార్ జగనన్న కాలనీ"ల ఇళ్ల స్థలాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ . ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ కుల, మత,వర్గ రాజకీయలకు అతీతంగా నవరత్నాలలో భాగంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చడానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అర్హత గల ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలు ఇస్తానని అలానే ఈ కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్ , ఎం పి డి ఓ ,హౌసింగ్ డీ ఈ ,హౌసింగ్ ఏ ఈ ,పంచాయతీ కార్యదర్శి, వి ఆర్ ఓ గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లాండ్ జట్టులో ఏడుగురికి కరోనా



లండన్: ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో పెద్ద కలవరం మొదలైంది. తాజాగా నిర్వహించిన కరోనా పరీక్షల్లో మొత్తం ఏడుగురు సభ్యులకు వైరస్ సోకింది. అందులో ముగ్గురు ఆటగాళ్లుండగా మరో నలుగురు సహాయక సిబ్బంది ఉన్నారు. అయితే, వారి పేర్లను మాత్రం ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు బయటపెట్టలేదు. ప్రస్తుతం ఇంగ్లిష్ జట్టంతా ఐసోలేషన్‌లో ఉందని ఆ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం శ్రీలంకతో మూడో వన్డే ముగిసిన తర్వాత ఆటగాళ్లకు, సిబ్బందికి సోమవారం పరీక్షలు నిర్వహించగా ఏడుగురికి పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. మరోవైపు ఇంగ్లాండ్ బుధవారం నుంచి పాకిస్థాన్‌తో ఆరు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే, కార్డిఫ్‌లో జరగాల్సిన తొలి వన్డే షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని ఈసీబీ మంగళవారం స్పష్టం చేసింది. దాంతో బెన్‌స్టోక్స్ కెప్టెన్సీ ఆధ్వర్యంలో కొత్త జట్టును ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టామ్ హారిసన్ మీడియాతో మాట్లాడుతూ బయో సెక్యూర్ పరిస్థితులకు దూరంగా ఉండటం వల్ల వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని తాము ముందే ఊహించామన్నారు. గడిచిన 14 నెలల్లో ఆటగాళ్లు, సిబ్బంది ఎక్కువశాతం కఠిన పరిస్థితుల్లో గడిపినందున అందరి మంచి కోసం కరోనా నిబంధనల్ని పాటించడానికి ఒక వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

# మీ అభిమాన, ఆశీస్సులే నిరంతర ప్రేరణ

### - తల్లిదండ్రులు ఆశీస్సులు, దేవుని దయ, సీఎం జగన్ ఆశీస్సులతో ఉప ముఖ్యమంత్రి నయ్యను

### - సుపరిపాలనలో జగన్మోహన్ రెడ్డి కి దేశంలోనే 3వ స్థానం

### - నిరాడంబరంగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పుట్టినరోజు వేడుకలు



శ్రీకాకుళం : కార్యకర్తల అభిమాన, ఆశీస్సులే తనకు నిరంతర ప్రేరణ అని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. చంద్రమహల్ ఎదురుగా ఉన్న జిల్లా వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన 68వ పుట్టిన రోజు వేడుకలు నిరాడంబరంగా నిర్వహించారు. తన శ్రేయోభిలాషుల ఆప్యాయతలతో తన 68వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పుట్టిన రోజు వేడుకలు నిర్వహించకూడదని నిర్ణయించుకున్నప్పటికి అభిమానుల కోరిక మేరకు శ్రీకాకుళం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఆశీర్వాదాలు, దేవుని దయవల్ల, వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. శక్తివంతమైన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనుగుణంగా పాలన, అవినీతి రహిత పాలన కొనసాగిస్తున్నారన్నారు. సుపరిపాలనలో జగన్మోహన్ రెడ్డి దేశంలోనే 3వ స్థానం సంపాదించారని కొనియాడారు. ఏ విభేదాలు లేకుండా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేద్దామని కోరారు. అందరి సహకారం, ఆశీస్సులు జగన్మోహన్రెడ్డికి అందించాలని కోరారు. జూలై 8వ తేదీన వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి వేడుకలు పండగ వాతావరణంలో రాష్ట్రమంతటా జరుపుకుంటున్న నేపథ్యంలో రైతులు, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఎం.వి.పద్మావతి, శిమ్మ రాజశేఖర్, ప్రముఖ వైద్యులు డా. దానేటి శ్రీధర్, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు గొందు కృష్ణమూర్తి, అంధవరపు ప్రసాద్, సంతోష్ గుంట జ్యోతి, సుగుణారెడ్డి, కామేశ్వరి తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 3 పై ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత వైసీపీ నాయకులదే

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : జీఓ నెంబర్ 3 పై సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చి సంవత్సర కాలం కావస్తున్నపటికి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉండటం కోసం జీఓ నెంబర్ 3 రివ్యూ పిటిషన్ రాజ్యాంగ ధర్మాసనం పరిధిలో విచారణ జరుగుతూ ఉన్నప్పుడు జీఓ నెంబర్ 3 కు విరుద్ధంగా ప్రభుత్వం జీఓ లను విడుదల చేయడం రాజ్యాంగానికి విరుధము కాదా? గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు అక్షరాస్యత శాతం పెంచేందుకు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించటం కోసం నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు 100 శాతం గిరిజనులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు జీఓ నెంబర్ 3 పై రివ్యూ పిటిషన్ సుప్రీం కోర్టులో ఉన్నప్పుడు, షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు శత శాతం రిజర్వేషన్ కల్పించ వలసిన అవసరం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసలు గిరిజనులకు ప్రభుత్వం ఏమి చేసింది టిఏసి తీర్మానాలు ఏమాయయి గిరిజన రిజర్వేషన్ ల పై జీఓ నెంబర్ 3 పై ఇంత గందర గోళం జరుగుతుంటే ఇంకో పక్క ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో శత శాతం రిజర్వేషన్ లు ఇవ్వవలసిన అవసరం లేదని ప్రభుత్వం జీఓ లు ఇస్తుంటే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రం లో ఉన్న గిరిజన ఎమ్మెల్యే లు,ఎంపీలు నిద్ర పోతున్నారా అసలు గిరిజన ప్రజా ప్రతినిధులు ఏమాయారు అసలు గిరిజన ఎమ్మెల్యే లు, ఎంపీలు గిరిజనుల పక్షాన ఉన్నారా,లేదా, ప్రభుత్వానికి తోతులుగా ఉన్నారా దీనికి నైతిక బాధ్యత వైసీపీ ప్రభుత్వానిదే అని ఇప్పటికైనా వైసీపీ నాయకులు ప్రభుత్వం పై గిరిజన ప్రాంతాల్లో 100శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత వైసీపీ నాయకులదే నని గిరిజన రిజర్వేషన్ లు జీఓ నెంబర్ 3 పై గిరిజన ప్రాంతాల్లో ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని లేదా భవిష్యతులో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నిరక్షరాస్యత విపరీతంగా పెరిగిపోయి భయంకరమైన వాతావరణం లో గిరిజన ప్రాంతం పోతుందని పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకో గలమని ఐక్య ఉద్యమాలకు గిరిజనులు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి, తామర్ల సత్యనారాయణ, కుమడ మాజీ సర్పంచ్ కూడ వెంకటరమణ, టీడీపీ నాయకులు కుముడు రామదాసు, కిముడు, అర్జున్ విశ్వనాథ్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# 138 మందికి సిసిఆర్సీ కార్డులు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో 138 మందికి సిసిఆర్సి కార్డులను మంజూరు చేసి జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచామని మండల వ్యవసాయాధికారి సిహెచ్.చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న కౌలుదారులందరికీ రెవెన్యూ అధికారుల సహకారంతలో సిసిఆర్సి కార్డులను మంజూరు చేశామన్నారు. ఈ నెల 8వ తేదీ రైతు దినోత్సవం సందర్భంగా తామరంలో స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చేతుల మీదుగా రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా తామరం, కొండలఅగ్రహారం, గిడుతూరు, జి.వెంకటా పురం సచివాలయాల్లో క్లస్టమ్ హైరింగ్ సెంటర్‌లను కూడా ప్రారంభించనపున్నట్లు ఆయన తెలిపారు. ఖరీప్‌లో ఇప్పటి వరకు 1900 మంది రైతులకు 920 క్వింటాళ్లు విత్తనాలను ఆర్‌బికేల ద్వారా పంపిణీ చేశామన్నారు. మండలంలో 1105 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారని, సాగు విస్తీర్ణం ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఆర్‌జిఎల్, 1060, 1064, 3291, 5204, 1121 రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సదుపాయాలను కలుగజేందుకు ప్రభుత్వం దృడసంకల్పంతో ఉందని ఆయన తెలిపారు.

# జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో కందిపప్పు పంపిణీ

## ముఖ్య అతిథిగా 79వ వార్డు కార్పొరేటర్ రౌతు

పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డులో గల లంకెలపాలెం జడ్పీ హైస్కూల్ లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం జరి గింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీను వాసురావు హజరై అయన చేతులు మీదగా ఒక్కొక్క విద్యార్థికి అరు న్నర కేజీల కందిపప్పును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ చలప రెడ్డి లక్ష్మి, గ్రామ పెద్దలు, ప్రధానో పాధ్యా యులు మరియు ఉపాధ్యా యులు, విద్యార్థుల యొక్క తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల లో భాగంగా

## మొక్కలు నాటిన బీజేపీ నాయుకులు



భీమునిపట్నం : ఒకే దేశం ఒకే రాజ్యాంగం అంటూ ఆర్టికల్ 370 ను వ్యతిరేకిస్తూ కాశ్మీర్ ను భారతలో విలీయనం చేయా లంటూ కాశ్మీర్లో అడుగు పెడితే అక్రమ నిర్బంధానికి గురి అయి తరువాత జైల్లోనే అనుమానా స్పదంగా మరణించిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల లో బాగంగా పర్యావరణ పరిరక్షణకు బిజేపి 2వ వార్డు ప్రధాన కార్యదర్శి శీరపు. రామలక్ష్మి ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిధిగా 2వ వార్డు ఇంచార్జ్ వాసుపల్లి శ్రీహరి అధ్యక్షతన రాయ ప్పాలెం రేఖవానిపాలెం లో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రేఖవానిపాలెం మరియు సంతపేట ప్రాథమిక పాఠశాల పట్టణ ఆరోగ్య కేంద్రం లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, డాక్టర్స్, ఏ. న్. ఎం, ఆశా వర్కర్స్ రాజు, ఒ.బి.సి. మోర్చా వర్మ, కార్యదర్శి పెదగాథ విజయ, కార్యవర్గ సభ్యులు రేఖ కరుణ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులను

## రెగ్యులర్ చేయాలని ర్యాలీ



మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కేడిపేటలో మంగళవారం 37వ రోజు వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్ పారా మెడికల్ సిబ్బంది ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

సిహెచ్ డబ్ల్యూలను, ఆశ వర్కర్స్‌గా చేయాలన్నారు. జిఒ నెంబరు 64 రద్దు చేయా లన్నారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషియన్స్, పార్మా సిస్టులు, స్టాప్‌నర్సులు, ఆశలు, సిహెచ్‌డబ్ల్యూలు, రెగ్యులర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 47వ వార్డు యస్‌సి సెల్ నాయకుల ఆధ్వర్యంలో

## డా.బాబూ జగ్జీవన్ మహనీయుడుకు పూలమాలలతో ఘన నివాళులు



విశాఖసిటీ : 47వ వార్డు లో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబూ జగ్జీవన్ వర్ధంతి ఉత్తరనియోజకవర్గం 47వ వార్డు కప్పరాడ ఏరియాలో యస్‌సి సెల్ నాయకులు ఆధ్వర్యంలో డా. బాబూజగ్జీవన్‌రామ్ మహనీయుడికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివియంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పాల్గొని పూలలతో ఘన నివాళులు అర్పించారు. సతీష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం డా.బాబూ జగ్జీవన్ రామ్ అలుపెరుగని కృషి చేశారు. ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించారు. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘన నివాళు లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరి, సుకుమార్, వసంతల అప్పారావు, గూరువోజి, కృపా, రాఘవులు, జి.కనకరాజు, రాకేష్, తారకేష్, మోహన్, సురేష్, చందు, కె.చిన్నా, అనిల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల షాపుల కూల్చివేత పై

# రెండో రోజుకు హుకుంపేట లో దీక్షలు

### అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ స్పందించాలి - బాధిత గిరిజనులు సూర్యమణి, గోపాల్ లు వేడుకోలు



పాడేరు : హుకుంపేట లో కొర్లబు సూర్యమణి, గోపాల్ ల షాపు ను కూల్చేసిన మండల తహశీల్దార్ కోటేశ్వరరావు, వీఆర్వో మీసాల సింహాచలం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెండో రోజుకు కూడా నిరాహారదీక్షలకొనసాగాయిఈ కార్యక్రమంలో బాధిత గిరిజనులు కొర్లబు సూర్యమణి, గోపాల్ మీడియా సమావేశంలోమాట్లాడుతూ .గౌరవ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గారు మా సమస్య పై స్పందించాలని ...మేము షాపు నిర్మించిన స్థలం మాదే నని, పట్టా కూడా ఉన్న రెండు లక్షలు లంచం ఇవ్వలేద నే ఏకైక కారణం తోనే షాపును పడగొట్టారని తెలిపారు.

షాపు కట్టడానికి సుమారు.2 లక్షలు పైన ఖర్చు అయ్యిందని ఆ ఖర్చుఇప్పించాలని,అలాగే షాపును కూల్చిన రోజు మా భార్య,భర్తలకు తహశీల్దార్ ,వీఆర్వో కలిసి పోలీస్ స్టేషన్ లో ఒక రోజంతా నిర్బంధించి ,కులం పేరుతో,ఏరా... అంటూ. దూషించి.హింసించినందుకు తహశీల్దార్ పై ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయించాలని కోరారు.దయతో మాకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే గారు చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మెరక చింత మాజీ సర్పంచ్ వలస నైని లక్ష్మణ రావు,సీపీఎం పార్టీ నాయకులు పాంగి సోమన్న కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ గిరిజనుల కు 1/70 చట్టం ప్రకారం గిరిజనుల కే సర్వహక్కులు ఉంటాయి.

అలాంటిది తహశీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులకు ఆ విషయం తెలియదనుకోలేము. తెలిసి కూడా గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని చట్టాన్ని పగడ్బందీ గా అమలు చేయాల్సిన అధికారు లే గిరిజనేతర నాన్ ట్రైబల్స్ .పల్లపుల తో కుమ్మక్కై విచ్చలవిడిగా ఇల్లు,షాపులు కట్టుకునే అవకాశం ఇస్తూ లక్షలు ముడుపులు పుచ్చుకుం టున్నారని ఆరోపించారు.ఇకనైనా తహశీల్దార్ పై ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,కూల్చేసిన షాపుకు నష్టపరిహారం ఇవ్వాలని,వీఆర్వో మీసాల సింహాచలం ను హుకుంపేట పంచాయితీ బాధ్యతల నుండి తొలిగించాలి.అలాగే లంచం డిమాండ్ చేసినందుకు శాఖాపరమైన చర్యల తో పాటు అవినీతి నిరోధక చట్టం కేసులు నమోదుచెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు డూరు కృష్ణా మూర్తి,బాకూరు దేవి రాజు,మహిళల సామాజిక నాయకురాలు లత,కొర్రా సరస్వతి,టి.మోహన్ రావు,చిన్నోడు,కె రమణ,బాధితు గిరిజనులు కొర్లబు సూర్యమణి, గోపాల్ కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# మిజోరామ్ నూతన గవర్నర్ కు పిఆర్ఎస్ఐ అభినందనలు



విశాఖపట్నం : మిజోరామ్ నూతన గవర్నర్ గా నియమితులైన డాక్టర్ కంభం పాటి హరిబాబు కు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ) విశాఖ శాఖ మంగళవారం ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపింది. పార్లమెంట్ సభ్యునిగా విశాఖ ప్రజల సంక్షేమం గురించి నిరంతరం డాక్టర్ హరిబాబు తపన పడేవారని పి.ఆర్.ఎస్.ఐ. దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యు.వి. శర్మ కొనియాడారు. గవర్నర్ గా మిజోరామ్ ప్రజల జీవితంలో డాక్టర్ హరిబాబు వెలుగులు నింపగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఛైర్మన్ పి.ఎల్.కె.మూర్తి, గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, పి.ఆర్.ఎస్.ఐ. కోశాధికారి, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి ఎన్.వి.నరసింహం తదితరులు డాక్టర్ హరిబాబును సన్మానించారు.

# పెంపుడు కుక్కలతో పాటు, వీధి కుక్కలకు వ్యాక్సినేషన్

## వెటర్నరీ ఆపరేషన్ థియేటర్ ప్రారంభించిన పాడేరుఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు : జూనోసిస్ డే సందర్భంగా పాడేరు పశు సంవర్ధక శాఖ కార్యాలయం వద్ద పెంపుడు కుక్కలకు ఉచిత ర్యాబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అత్యాధునిక వెటర్నరీ ఆపరేషన్ థియేటర్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వెటర్నరీ వైద్య సిబ్బంది కొరత అధికంగా ఉండేదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో వెటర్నరీ సిబ్బంది కొరత తీరిందన్నారు. విశాఖ ఏజెన్సీ 11 మండలాల్లో 133 మంది వెటర్నరీ అసిస్టెంట్లు నియామకం జరిగిందని తెలిపారు. పెంపుడు కుక్కలకు ఏవిధంగా టీకాలు వేస్తున్నామో అదేవిధంగా వీధి కుక్కలకు కూడా ఏదైనా స్వచ్ఛంద సంస్థతో కలిసి వ్యాక్సిన్ వేయాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రవికుమారును ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో.....

పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు, వైసిపి నాయకులు శతక బుల్లిబాబు, సింహాచలం, గిడ్డి విజయలక్ష్మి, నవీన్, ఎస్.వి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# లంకెలపాలెం పశువైద్యశాలలో ఉచిత రేబీస్ టీకాలు

## ముఖ్య అతిథిగా డాక్టర్ రామకృష్ణ కీర్తి హాజరు

పరవాడ : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ మరియు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి డా.రామకృష్ణ కీర్తి పాల్గొన్నారు. లంకెలపాలెం పశువైద్యశాలలో ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రామ కృష్ణ కీర్తి ముఖ్య అతిథిగా పాల్గొని 196 పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు.

పెంపుడు జంతువులకు ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా జూలై 6వ తారీఖున రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించుకుని సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంకెలపాలెం పశువైద్యాధికారిణి డా.అశ్విని ప్రపుల్ల, జెవివా స్వామినాయుడు, ఎఎహెచ్ఎ లక్ష్మణ్ పాల్గొన్నారు.




# ఘనంగా భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

గాజువాక: బిజెపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కకణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో సిరసపల్లి నూక రాజు అధ్యక్షతన ఘనంగా భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ని పురస్కరించుకుని గాజువాక లో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గోని మొక్కలు నాటి,106వ పోలింగ్ బూత్ నాయకులతో సమావేశమయి, ప్రదాని నరేంద్ర మోదీ ఉచిత టీకా, నవంబరు వరకు ఉచిత రేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ముందుగా డా.స్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ,ఎమ్ .ఎల్ .సి పి.వి.ఎన్ మాధవ్ , బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జిల్లా ఇంచార్జ్ కోడూరు.లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి ప్రసాద్ ,జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి డా సుహాషిణి,బాటా.శ్రీను,బొండా ఎల్లాజీ,గోలి శంకర రావు, శశిదరన్ పిల్లై,నాగేశ్వరరావు,సిరసపల్లి. సత్య నారాయణ, డా.శేషు ప్రసాద్, ప్రకాష్, ముసలయ్య, తాతారావు, రోహిణి, పుష్పలత, ప్లీడర్ ఈశ్వరరావు,సత్తిబాబు, కృష్ణంరాజు, శ్రీరాంమూర్తి, పేర్ల అప్పారావు తదితరలు పాల్గొన్నారు.



# సత్యదేవుడ్ని దర్శించుకున్న బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షుడు కె.లక్ష్మణ్



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హార్టికల్చర్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ చోడ్రాజు కృష్ణంరాజు, కామర్స్ చిరంజీవి మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

మాకవరపాలెం : పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశామని మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. మండలంలోని మామిడిపాలెం శివారులో పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఇదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.900 నగదు స్వాదీనం చేసుకున్నామన్నారు.

***మిజోరం నూతన గవర్నర్ గ ఎన్నికైన హరిబాబుకి అభినందనలు తెలిపిన కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణ***

విశాఖపట్నం :మిజోరం నూతన గవర్నర్ గ ఎన్నిక అయిన సందర్భంగా కంభంపాటి హరిబాబుకు వారి స్వగృహం నందు అభినందనలు తెలియచేసిన కెవిరమణ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి. ఇది నిజంగా భారతీయజనతా పార్టీ రాష్ట్ర కార్యకర్తలు అందరికి, అలాగే విశాఖపట్నం ప్రజలు అందరికి ఆనందదాయకం అని రమణ అన్నారు.

# మహాసంపర్క్ అభియాన్ రాష్ట్ర ప్రముఖ్‌గా గాదె శ్రీనివాసరావు




గొలుగొండ : భారతీయ జనతా పార్టీ రాష్ట్రీయ మహా సంపర్క్ అభియాన్ రాష్ట్ర ప్రముఖగా బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేణుమాధవ్, గాంధీ, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుకర్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలి

## తాళ్లవలస పిహెచ్‌సిలో నిరసన



భీమునిపట్నం : ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరసన మంగళవారం 37వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తాళ్లవలస పిహెచ్‌సి పరిధిలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లు మరియు ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్సులు ఆశా కార్యకర్తలతో నిరసన తెలియజ్జేసారు. ఇందులో భాగంగా హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస రావు, తారకేశ్వర రావు, ఉమా మహేశ్వరి, మహాలక్ష్మి కనక మహాలక్ష్మి, అనిత, శ్రీలత మొదలగు కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ హెల్త్ వారికి జరుగుతున్న అన్యాయాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని నిరసన లో తెలియజేశారు.

# యూహెచ్‌ఎస్‌ఎన్‌సి అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం : జివియంసి 4 జోన్ 33 వార్డ్ గౌరిస్ట్రీట్ సచివాలయం పరిధిలో కల గర్భిణీ స్త్రీ ల కు వార్డ్ లో పారిశుధ్య మెరుగుదల కు, అంగన్వాడీ కేంద్రం ల ద్వారా అమలు జరుగుతున్న వైస్సార్ సంపూర్ణ పోషణ పై పూర్తి అవగాహన కల్గి ప్రతి ఒక్కరు పూర్తి ఆరోగ్యం గా ఉండాలని అర్బన్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం లో 33వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి, డాక్టర్ బుద్ధా ధనుంజయ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అడ్మిన్ పి వి కిరణ్ కుమార్, ఏ ఎన్ ఎం త్రివేణి, ఆశ పార్వతి, మహిళా సంరక్షణ కార్యదర్శి అమృత దీప్తి, శానిటేషన్ సెక్రటరీ సుడివరపు రాజు నవీన్, వాలంటీర్ లు పాల్గొన్నారు.

# మంప ఎస్సై సన్నిబాబు యలమంచిలి రూరల్ ఎస్సైగా బదిలీ


బదిలీ అయిన ఎస్సై సన్నిబాబు

కొయ్యూరు : కొయ్యూరు మండలం మంప ఎస్సైగా పని చేస్తున్న కె.సన్నిబాబు యలమంచిలి రూరల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. సన్నిబాబు పని చేసిన సమయంలో మంప పరిధిలోని మారుమూల గ్రామాలైన బూదరాళ్ల, బాలరేవుల తదితర గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించడంలో కృషి చేశారు. యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ ఉపాధి కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించారు. ఇప్పటి వరకు ట్రైనీ ఎస్సైగా ఉన్న లోకేష్‌కుమార్ మంప ఎస్సైగా నియమించారు.

# కోవిడ్ రెండవ దశవ్యాప్తిలో 5 లక్షల భోజన పాకెట్స్ వితరణ

## మైలురాయిని చేరుకున్న అక్షయ పాత్ర



విశాఖపట్నం : 5 వ లక్ష భోజనమును మరియు 5 వ వెయ్యి డ్రై రేషన్ కిట్ ను విశాఖ మహానగర డిప్యూటీ మేయర్ బియాని. శ్రీధర్ మరియు అక్షయ పాత్ర ఫౌండేషన్ సభ్యులుయదు రాజా దాస చేతుల మీదుగా ఎన్ఏడి జంక్షన్ నందు శ్రీశ్రీశ్రీ సుబ్రమణ్య స్వామివారి దేవాలయం ప్రక్కన లబ్ధిదారులకు వితరణ చేయడం జరిగింది. కోవిడ్ రెండవ దశ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వారి కొరకు హాస్పిటల్ లో వున్న రోగి సహాయకులు, నిరాశ్రయులు మరియు రోజువారీ కార్మికుల కొరకు కష్టకాలంలో వున్న వారి కొరకు తమవంతు ఉడతాభక్తి సహాయముగా భోజన పాకెట్స్ వితరణ కార్యక్రమమును దాతలు సహకారముతో ఏప్రిల్ 12 వ తేదీ నుంచి ప్రారంభిచడం జరిగింది. ఈ కార్యక్రమము ఈ కార్యక్రమము ఈ రోజుతో 96వరోజు మంగళవారంతో 5 లక్షలు భోజనములు 25 ప్రదేశాలలో వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమును రోగి సహాకుల, నిరాశ్రయులు మరియు దాతల అభ్యర్ధన మేరకు ఈ నెల అనగా జులై చివరివరకు భోజన వితరణ కార్య క్రమమును వితరణ చేయడం జరుగుతుంది .

**ఏప్రిల్ నెలలో వితరణ చేయబడిన భోజనాలు : 25335**

**మే నెలలో వితరణ చేయబడిన భోజనాలు :121159**

**జూన్ నెలలో వితరణ చేయబడిన భోజనాలు:288995**

**జులై నెలలో 5 వ తేదీ వరకు వితరణ కాబడిన భోజనములు :59880**

**జులై వ తేదీన వితరణ చేయబడిన భోజనములు :9800**

**నేతి వరకు రొండోవ కోవిడ్ విస్తరణలో పంపిణి కాబడిన భోజనములు : 505169**

**పంపిణి చేయుచున్న రోజువారీ భోజన పదార్థముల వివరాలు**

**1.బిరియాని , కుర్మా . మజ్జిగ, 2. టమోటో అన్నము , కుర్మా , మజ్జిగ, 3.పులిహోర , మజ్జిగ, 4. జిలకర అన్నము , కుర్మా , మజ్జిగ**

ఇదే విధముగా కష్టకాలంలో ప్రాణాలను సైతము లెక్కసేయకుండా సహాయకార్యక్రమాలలో ముందుండి పనిచేయుచున్న గ్రామ సచివాలయము వాలంటీర్లు , ఆశ వర్కర్స్ , పారిశుధ్య కార్మికుల కొరకు 1000 విలువ చేయు డ్రై రేషన్ కిట్ వితరణ కార్యక్రమమును జూన్ 28 వ తేదీ న విశాఖపట్నం మేయర్ శ్రీమతి గోలగాని .వెంకట హరి కుమారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది 9 రోజులలో ఈ రోజువరకు 5000 మందికి డ్రై రేషన్ కిట్స్ పంపిణి చేయడం జరిగింది .

నిత్యావసర సరుకుల కిట్ లో వుండు వస్తువులు : 1. బియ్యము 1 కేజీలు, 2.కందిపప్పు 1.5 కేజీలు, 3.పంచదార 1 కేజీ, 4. గోధుమపిండి 1 కేజీ, 5.కొమ్ము శనగలు 1 కేజీ, 6.పసుపు 200 గ్రాములు, 7.సాంబార్ పొడి 200 గ్రాములు, 8.వంటనూనె 1 లీటర్.

ఈ కార్యక్రమము విజయవతము కావడానికి సహకరించిన జీవీఎంసీ వారికీ, దాతలకు మరియు అక్షయ పాత్ర ఫౌండేషన్ లో పనిచేయుచున్న వారు, ప్రత్యక్షముగా మరియు పరోక్షముగా సహకరించిన అక్షయ పాత్ర శ్రేయోభిలాషులు, ప్రింట్ & ఎల్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు విశాఖపట్నం ప్రభుత్వ అధికారులకు హృదయ పూర్వ ధన్య వాదములు ఈ ప్రకటన ద్వారా అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస తెలియచేయుచున్నారు. మరికొద్ది మంది దాతలు సహకరిచినచో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించ గలమని ఈ పత్రిక ప్రకటన ద్వారా అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస తెలియ చేయుచున్నారు. దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : జీతమిత్ర దాస :8184887108, 9010611108.

## ఎస్సై రవికుమార్ నేతృత్వంలో

# దిశ యాప్ పై అవగాహన సదస్సు




అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఐ.పి.యస్ వారి యొక్క ఆదేశాలపై పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అరిటాకుల శ్రీనివాసరావు ప్రత్తిపాడు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఉత్తర్వులు మేరకు మంగళవారం అన్నవరం ఎస్ఐ రవికుమార్ మరియు నెల్లిపూడి గ్రామ సర్పంచ్ నరాల శ్రీనివాసరావు మహిళలు/బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రయోగించే సాధనం దిశ యాప్ ని గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మహిళా పోలీసులు మహిళా మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశ యాప్ వల్ల కలిగే ఉపయోగాలు గురించి వార్డు మహిళా పోలీసులు గ్రామ మహిళా పోలీసులు ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కల్పించి మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్ లో లో దిశ యాప్ డౌన్లోడ్ చేసి లాగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు ను మహిళా పోలీస్ సిబ్బంది దిశ యాప్ ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వారా అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ నెల్లిపూడి మహిళలతో వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో లో లో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అన్నవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైద్యానికి పెద్దపీట

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ రావు



మధురవాడ : రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య కు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ రావు అభిప్రాయపడ్డారు. మంగళవారం 7 మరియు 8 వార్డులలో విశాఖ జిల్లా మేయర్ హరి వెంకట్ కుమారి తో కలిసి ఆయన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ల కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డు లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లను నిర్మిస్తున్నామని 7,8 వార్డులలో సుమారు కోటి 60 లక్షలతో నిర్మించిననున్నామని అన్నారు.

అందుకుగాను మంగళవారం శంకుస్థాపన చేశామని మరో నాలుగు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. విశాఖ జిల్లా ను మురికి వాడ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏడవ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ, 8వ వార్డు కార్పొరేటర్ గోలగాని అప్పారావు, పోతున హనుమంతరావు, మారుతి ప్రసాద్, కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరి బాబు, పోతిన ప్రసాద్, రమణ మూర్తి, మంచు లోహిత్, టిడిపి నేత పిళ్ళా వెంకట్రావు, జూన్ 2 కమిషనర్ రాము, అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఏపిఎంటిఎఫ్ డిమాండ్



మున్సిపల్ టీచర్స్ సమస్యలు పరిస్కారం లేకుండా ఉన్నాయని..ముఖ్యంగా పదోన్నతులు లేవని. బదిలీలు అంతర్ జిల్లా బదిలీ లు జరపాలని. జీపిఎఫ్ ఇవ్వాలని జూనియర్ కాలేజ్ లను మునిసిపల్ పరిధిలో కూడా మంజూరు చేయాలని, ప్రైమరీ హెచ్ఎం లు ఇవ్వాలని.హైస్కూల్ ప్రైమరీ హెచ్ ఎం లకు డి డి ఓ అధికారాలు ఇవ్వాలని. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లకు హెచ్ ఎం లు గాను, సీనియర్ హెచ్ ఎం లకు డిప్యూటీ డి ఇ ఓ .. గాను పదోన్నతులు కల్పించాలని ,డిప్యూటీ డి ఓ .లకు పోస్ట్ లు డెప్యూటేషన్ పై కాకుండా సీనియారిటి ప్రాతిపదికన శాశ్వత హోదా తో మంజూరు చేయాలని, 398 టీచర్స్ కు సర్వీస్ బెనిఫిట్ కు కల్పించాలని, భాష, పండిట్ పోస్టులకు పదోన్నతులు జిల్లా పరిషత్ వారి మాదిరిగా ఇవ్వాలని కోరారు... సానుకూలంగా స్పందించిన సిడిఎంఎ వెంటనే ప్రమోషన్ ల షెడ్యూల్ విడుదల చేస్తామని .మిగిలిన

భీమునిపట్నం : డిఎంఎ ని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కలిసి సమస్యలు పరిష్కరానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష..ప్రధాన కార్యదర్శి లు వెంకట్ రెడ్డి . .రవిసిద్దార్థ మాట్లాడుతూ దీర్ఘ కాలం గా సమస్యలు త్వరిత గతిన పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు కార్యదర్సులు సురేష్ కుమార్.పి వి ఎస్ చంద్రరావు పాల్గొన్నారు.

# ఆరులైన్ల రహదారి అభివృద్ధి పై ప్రిన్సిపల్ కార్యదర్శితో వీడియో కాన్ఫరెన్స్




విశాఖపట్నం : ఆరు లైన్ల రహదారి అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు తయారుచేయాలని రోడ్లు మరియు భావనముల ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు తెలిపారు. మంగళవారం జివిఎంసి కమిషనర్ డా.జి. సృజన, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కోటేశ్వరరావు, రెవెన్యూ అధికారులతోను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో భాగంగా పలు ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ పోర్టు నుంచి భోగాపురం వరకు 6 లైన్ల రహదారి కొరకు ప్రతిపాదనలు తయారుచేయాలని ఆదేశించారు. జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఇప్పటివరకు రహదారుల అభివృద్ధి పై చేసిన సర్వే వివరాలను ముఖ్య కార్యదర్శికి తెలియపరిచారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో...

జివిఎంసి ప్రధాన ఇంజినీరు రవి కృష్ణంరాజు, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, పర్యవేక్షక ఇంజినీరు గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం ఎస్సై కరక రాము బదిలీ



మాకవరపాలెం : మాకవరపాలెం ఎస్సై కరక రాము బదిలీ అయ్యాయి. రెండు సంవత్సరాలుగా ఇక్కడ విజయవంతంగా విధులు నిర్వహించారు.

అందరితో ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

# అనకాపల్లి ఫ్లైఓవర్ ప్రమాదంపై

## సమగ్ర దర్యాప్తు చేయాలి

### మృతులకు ఒక్కొక్కరికి కోటి పరిహారం ఇవ్వాలి - సీపీఎం పార్టీ డిమాండ్

విశాఖపట్నం : అనకాపల్లి నేషన్ హైవేపై నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నాశిరకంగా ఉండడంతోనే నేడు కుప్పకూలింది. దీనివల్ల కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు మృత్యువాతపడడం, మరో ముగ్గురికి తీవ్ర గాయాల పాలయ్యారు. లారీ పై ఫ్లైఓవర్ దిమ్మలు పడడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. మృతులకు ఒక్కొక్కరికి కోటి పరిహారం ఇవ్వాలి. గాయపడిన వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించాలి. నేషనల్ హైవేపై నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగుతున్నాయి. ఇటువంటి చోట్ల నిర్మాణాలు అత్యంత భద్రతా ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడా రాజీపడకుండా నిర్మాణాలు సాగించాలి. నిర్మాణ దశలోనే కుప్పకూలడం అంటే ఎంత నాశిరకం పనులు ఇక్కడ సాగుతున్నాయో అర్థమౌతున్నది. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా ఉన్నది. అధికారుల పర్యవేణ తీవ్ర లోపభూయిష్టంగా ఉండడమే ఈ ప్రమాదానికి కారణం. ఇదే ఫ్లైఓవర్ పూర్తి అయిన తరువాత జరిగితే వందలాది మంది ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడేది. ఇప్పటికే అక్కడ జరుగుతున్న అన్ని పనులపై కూడా నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలన చేయాలి. అత్యంత భాధ్యతా రాహిత్యంగా ఉన్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంస్థలకు అధికార పెద్దల అండదండలు ఉండడంతో ఎటువంటి జవాబుదారీతనం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫైఓవర్ దిమ్మలు కూలి పోవడం ప్రయాణీకులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## వాకర్స్ ఆధ్వర్యంలో

# ఆనందయ్య మందు పంపిణీ



కాకినాడ : సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు ఆనందయ్య మందు పంపిణీ జరిగింది.ఈసందర్భంగా వాకర్స్ సంఘ జిల్లా కౌన్సిలర్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ..

కంటికి కనిపించని ఈసూక్ష్మ వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తో అన్నారు. దీనికి పేద,ధనిక, వయస్సు,హోదా వంటి తారతమ్యం లేదన్నారు.దీని నివారణ కోసం నెల్లూరు జిల్లాకు చెందిన ఆనందయ్య తయారుచేసిన మందును అంతర్జాతీయ వాకర్స్ సంగం సమకూర్చగా వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. అందుకు గాను విధిగా మాస్కు ధరించాలి అని,భౌతిక దూరం పాటించాలని అడబాల తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ను పరిశీలించిన కె.కె రాజు



తాటిచెట్ల పాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గం 55 వార్డు పరిధిలోగల తాటిచెట్ల పాలెంలో నూతనంగా నిర్మిస్తున్న విఎంఆర్‌డీఏ కమ్యూనిటీహాల్ ను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు విఎంఆర్‌డీఏ అధికారులతో మాట్లాడారు. పెండింగ్లో ఉన్న మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని, ఈ భవనం చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని, అతి తొందరలో ఈ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ కార్య క్రమంలో జివియంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ,55వార్డు కార్పొరేటర్ కె.వి.ఎన్ శశికళ,వై.వి.ఎన్ రాజు,ఎర్రంశెట్టి శ్రీనివాస్, బోర ఈశ్వర రెడ్డి,లక్ష్మి ,కె చిన్న, కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పెట్రో, డీజిల్ ధరలు పెంపుపై

### కాంగ్రెస్ నిరసన ప్రదర్శనలు

కాకినాడ : జాతీయ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలపై ఆదేశాల మేరకు ఈనెల 7నుండి 17వరకు పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరుగుతాయని పార్టీ బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కాకినాడ రూరల్ నియోజకవర్గ బాధ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కళా వెంకట్రావు భవన్‌లో మంగళవారం నాయకులు,కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజక వర్గంలో సైకిల్ ర్యాలీ నిర్వహించాలని, ఈ పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కరోనా కష్ట కాలంలో ప్రజలు పనులు లేక ఇబ్బంది పడుతుంటే ఈపెరిగిన పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని,లేకపోతే నిరసన కార్యక్రమలు కొనసాగుతాయని అన్నారు.కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు చిలుకూరి పాండు రంగారావు ఆధ్వర్యంలో ఈనెల 7తేదీ ఉదయం 10 గంటలకు కాకినాడ కాంగ్రెస్ కార్యాలయంనందు నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. తదుపరి కాంగ్రెస్ కార్యాలయం నుంచి సైకిల్ మరియు రిక్షా ర్యాలీ ప్రారంభమై సర్పవరం ఎమ్మార్వో కార్యాలయం మీదుగా కొనసాగి కాకినాడ కలెక్టరేట్ వరకు జరుగుతుంది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించామన్నారు.కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్- మల్లిపూడి శ్రీరామ చంద్ర మూర్తి, - పాల్గొంటారు.

# గెడ్డలను ప్రక్షాళన చేయండి

## - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గెడ్డలను శుభ్రం చేయాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 13వ వార్డు పరిధిలోని శ్రీ కాంత్ నగర్, లక్ష్మి నగర్ తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వారిరువు మాట్లాడుతూ గెడ్డలలో పూడిక తీత పనులను చేపట్టాలని, వర్షా కాలంలో గెడ్డలు పొంగకుండా నీరు సాఫీగా వెళ్ళే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గెడ్డలు ఆక్రమణలు తొలగించి, ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆదేశించారు. త్రాగు నీరు సమృద్ధిగా వస్తున్నదీ లేనిదీ, పారిశుధ్య సిబ్బంది ప్రతీ రోజు చెత్త సేకరణ తదితర అంశాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. విజన్ స్కూలు ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణ లేకుండా చూడాలని వి.ఆర్.ఒ. కు సూచించారు. గెడ్డల అడుగు భాగంలో కాంక్రీట్ వేయాలని, రీటైనింగ్ వాల్స్ నిర్మించాలని శ్రీకాంత్ నగర్ లో కళ్యాణ మండపం నిర్మించాలని, లక్ష్మి నగర్ లో సచివాలయం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో అంగన్వాడి కేంద్రం లేదా కమ్యునిటీ హాలు నిర్మించాలని, శ్రీ కాంత్ నగర్ నుండి దుర్గ బజారు వరకు రోడ్డును నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కె. సునీత కోరగా మేయర్, కమిషనర్ పరిశీలిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్య అధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, రెండవ జోనల్ కమిషనర్ బి. రాము, కార్య నిర్వాహక ఇంజినీరు చిరంజీవి, శ్రీనివాస్, రాయల్ బాబు,, సహాయక ఇంజినీర్లు, టి.పి.ఒ.లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొనారు.



# భావితరాలకు మన కళలు, సంస్కృతిని తెలియజేయాలి

## మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు

## మన కళలను కాపాడుకోవాలి : జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్

## ఘనంగా డా. మంగళంపల్లి బాల మురళీకృష్ణ జయంతోత్సవాలు



విశాఖపట్నం : డా. మంగళం పల్లి బాలమురళీకృష్ణ సంగీతంలో ఎంతో ఖ్యాతి గడించారని, వారు మన తెలుగు వారు అవడం గర్వకారణమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజన శాఖా మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉదయం వి.ఎం.ఆర్.డి.ఎ బాలల ప్రాంగణంలో డా. మంగళంపల్లి బాల మురళీ కృష్ణ, 92వ జయంతోత్సవాలు సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీత పరిజ్ఞానంతో దేశ విదేశాలలో ఖ్యాతి గడించారన్నారు. ప్రపంచంలో ఏ గాయకుడు పాడలేనటువంటి పాటల నెన్నింటినో పాడారన్నారు. ఎన్నో ఉన్నతమైన బిరుదులు, సత్కారాలతో పాటు గౌరవ డాక్టరేట్లు అందుకున్నారన్నారు. అయితే ప్రస్తుత సమాజంలో పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాలని, కళల పట్ల అభిరుచిని పెంపొందించాలన్నారు. రాబోయే తరాలకు వారి గొప్పదనాన్ని తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళలను, కళాకారులను ప్రోత్సహిస్తుందని, విజయనగరం, విజయవాడలలో సంగీత కళాశాలలను అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. ఎన్నో తరాల నుండి మన సంస్కృతి సంప్రదాయాలు నిలిచాయంటే వాటిలోని గొప్పదాన్ని తెలుసుకోవాలన్నారు. మన కళాకారులను, వారి గొప్పదనాన్ని తక్కువ చేసి చూడరాదని, వారిని ప్రోత్సహించాలన్నారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ ప్రముఖ వాగ్గేయ కారుడిగా ఎన్నో కచేరీలు చేశారన్నారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని, వారిలోని సంగీత జ్ఞానాన్ని గుర్తించి జీవితాంతం అదే దారిలో కొనసాగారన్నారు. వారి జయంతోత్సవాలను నిర్వహించుకోవడం గర్వ కారణమన్నారు. వారి స్ఫూర్తితో సంగీతంలో కృషి చేయాలన్నారు. అంతరించి పోతున్న కళలను కాపాడుకోవాలని, అదే వారికి ఘన నివాళి అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయరు జి.హరి వెంకటకుమారి, జి వి ఎం సి కమీషనరు డా.జి.సృజన, సాంస్కృతిక శాఖ డైరక్టరు మల్లిఖార్జునరావు ప్రసింగించారు. తదుపరి 9 మంది కళాకారులకు మంత్రివర్యులు, జిల్లా కలెక్టరు సన్మానం గావించారు.



సన్మానాలు పొందిన వారు :వంకాయల వెంకటరమణమూర్తి, .డా. పంతుల రమా, ఎం .శ్రీనివాస నరసింహమూర్తి, కె. సరస్వతీ విద్యార్థి, గురువిల్లి అప్పన్న, డా. మండపాక శారద, ధనవాడ ధర్మారావు, డా. బి.కె .డి ప్రసాద్, ధనుంజయ పట్నాయక్. తదుపరి ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు పి.అరుణ్ బాబు, కల్పనా కుమారి, పలువురు అధికారులు , అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరైయారు.

# బాబు జగ్జీవన్ రామ్ బాట ఆచరణీయం : సీఎం జగన్

తాడేపల్లి: జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. 'జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం. ఆయన బాట ఆచరణీయం. నేడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు' అని సీఎం జగన్ ట్వీటర్‌లో పేర్కొన్నారు.

జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం. ఆయన బాట ఆచరణీయం. నేడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

# పుట్టినరోజు వేడుకలకు దూరం

## - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : కరోనా క్లిష్ట పరిస్థితుల్లో పుట్టినరోజు సంబరాలకు ఇది సమయం కాదని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కరోనా వైరస్ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో పోరాటం చేస్తున్న వైద్యులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి గౌరవార్థం బుధవారం జరిగే తన పుట్టినరోజు వేడుకలు రద్దు చేసుకున్నట్టు ప్రకటించారు. గత ఏడాది లాగానే తనకు పుట్టినరోజున శుభాకాంక్షలు తెలిపేందుకు ఎవరూ స్వయంగా రావద్దని కోరారు. అంతా కలసి వేడుకలు జరుపుకునేందుకు ఇది ఏ మాత్రం సమయం కాదని, కోవిడ్ కట్టడికి అందరం బాధ్యతను చాటుకుందామని అన్నారు. నరసన్నపేట నుంచి మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తనపై ఉన్న అనంతమైన అభిమానానికి మీ ఆదరణే నిదర్శనమని, ఇక ప్రత్యేకంగా తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు రావాల్సిన అవసరం లేదని చెప్పారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధి గా తాను ఎలాంటి వేడుకలు చేసుకోవడం లేదని జిల్లా అధికారులు, అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని కృష్ణదాస్ కోరారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వాట్సాప్, ఫేసుబుక్ లాంటి సామాజిక మాధ్యమాలు ఉన్నాయని, పెద్ద మనసుతో తన నిర్ణయానికి మద్దతునిచ్చి సహకరించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# నిరాశ్రయులు ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర

## - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా కోవిడ్ రెండవ దశ వ్యాప్తి సమయంలో ఐదు లక్షల ఆహార పొట్లాలను పేదలకు అందించి వారి ఆకలి తీర్చిందని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఈ సంవత్సరం ఏప్రిల్ 12వ తేదీ నుండి కోవిడ్ రోగులకు వారి సహాయకులు, నిరాశ్రయులకు రోజుకు 25 కేంద్రాల ద్వారా 5,000 ఆహార పొట్లాలు ప్రతీరోజూ పంపిణీ చేశారని, కొన్ని పేద కుటుంబాలకు 5,000 నిత్యావసర సరుకులు అందించారని మేయర్ తెలిపారు. ఎక్కడ పేద ప్రజలు ఆకలితో ఉన్నారో వారి ఆకలిని తీర్చడం కోసం పురాణాలలో పేర్కొన్న అక్షయపాత్ర పేరుకు తగ్గట్టుగా వారి ఆకలి తీరుస్తుందని తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. నిష్కించిన భక్త దాస్ కు మరియు వారి వాలంటీర్లకు జివిఎంసి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్షయ పాత్ర ఫౌండేషన్ సేవలను నాకు ఎంతో స్ఫూర్తిని కలిగించాయని, పేదలను ఆదుకోవడానికి మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న కె.కె రాజు



మాధవధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డు అంబెడ్కర్ కోలనిలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు . ఈ మహోత్సవంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శీను, పేడాడ రమణకుమారి,పైడి ప్రతాప్, శ్రీను,నరసింహారావు, బుద్ద శ్రీను, మరియు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ని కలిసిన ప్రముఖ సినీనటుడు సోనూసూద్



హైదరాబాద్ : తన సేవా కార్యక్రమాలతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు సోనుసూద్ మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారక రామారావును ప్రగతిభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోనూసూద్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ అభినందించారు. దేశవ్యాప్తంగా నలుమూలల నుంచి వస్తున్న విజ్ఞప్తులకు ఎప్పటికప్పుడు స్పందిస్తు సోనుసూద్ పనిచేస్తున్న తీరుపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నెలకొన్న కరోనా సంక్షోభ కాలంలో ఒక ఆశాజ్యోతిగా, వ్యక్తిగత స్థాయిలో ఇంత భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమన్నారు.

**కేటీఆర్ అంటే ప్రత్యేక గౌరవం..**

ఈ సందర్భంగా సోనూసూద్ తన సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను, సేవారంగంలో తన భవిష్యత్తు ప్రణాళికలను కేటీఆర్‌తో పంచుకున్నారు. తన తల్లి స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పట్ల, ఇక్కడి వారి పట్ల తన అనుబంధాన్ని సోనూసూద్ పంచుకున్నారు. ఒక రాజకీయ నాయకుడిగా తెలంగాణకి ప్రపంచ స్థాయి కంపెనీలు రావడంలో కీలక పాత్ర వహిస్తూనే, ఇతరులకంటే భిన్నంగా కష్ట సమయాల్లో వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ఆదుకుంటున్న కేటీఆర్ అంటే తనకు ప్రత్యేక గౌరవం ఉందని సోనుసూద్ అన్నారు. సమావేశానంతరం మంత్రి కేటీఆర్, సోనూసూద్‌కు లంచ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలకు అభినందనగా మంత్రి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.

# మూడేళ్ల తర్వాత మళ్లీ నెం.1

టీమ్‌ఇండియా మహిళా జట్టు సారథి మిథాలి రాజ్ మంగళవారం ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సంపాదించింది. మూడేళ్ల తర్వాత తిరిగి తన స్థానాన్ని సొంతం చేసుకోవడం విశేషం. మిథాలి 2018 ఫిబ్రవరిలో చివరిసారి ఈ జాబితాలో అందరికన్నా ముందుండేది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఓటమిపాలైనా ఆమె మూడు అర్ధశతకాలు బాదడంతో తిరిగి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తొలి వన్డేలో 72 పరుగులు సాధించిన ఆమె రెండో మ్యాచ్‌లో 59, మూడో మ్యాచ్‌లో 75నాటౌట్‌తో అద్భుతంగా ఆకట్టుకుంది.

మరోవైపు యువ ఓపెనర్ షెఫాలి వర్మ గత రెండు వన్డేల్లో 44, 19 పరుగులు చేయడంతో ఏకంగా 49 స్థానాలు ఎగబాకి 71వ స్థానానికి చేరింది. అలాగే సీనియర్ పేసర్ ఝులన్‌గోస్వామి నాలుగు స్థానాలు మెరుగుపర్చుకొని 53వ ర్యాంక్ సాధించింది. ఇక బౌలర్ల జాబితాలో టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకోవడంతో 12వ ర్యాంక్ సాధించింది. ఇక ఇంగ్లాండ్ ఓపెనర్ లారెన్ విన్‌ఫీల్డ్ 14 ర్యాంకులు ఎగబాకి 41వ స్థానం సంపాదించగా.. సోఫియా డంక్లీ అనే బ్యాటర్ 80 స్థానాలు ఎగబాకి 76వ ర్యాంక్ సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫి ఎక్లిస్టోన్ నాలుగు స్థానాలు మెరుగుపర్చుకొని కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంక్ ఆరుకు చేరుకుంది.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com